12-08-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - 21 జన్మల కొరకు పుణ్య ఖాతాను జమ చేసుకోవాలి, యోగబలముతో పాపాల ఖాతాను భస్మం చేసుకోవాలి, అందుకే అంతర్ముఖులుగా అవ్వండి"

ప్రశ్న:- ఏ శ్రీమతాన్ని పాటించడం ద్వారా వాణి నుండి అతీతముగా వెళ్ళే పురుషార్థము సహజమవుతుంది?

జవాబు:- శ్రీమతం చెప్తుంది - పిల్లలూ, అంతర్ముఖులుగా అవ్వండి, బయటికి ఏమీ మాట్లాడకండి. ఈ శ్రీమతాన్ని పాటించినట్లయితే సహజముగానే వాణి నుండి అతీతముగా వెళ్ళగలరు. ఎంతగా స్మృతి చేస్తారో, స్వదర్శన చక్రాన్ని తిప్పుతారో అంతగా సంపాదన జమ అవుతూ ఉంటుంది. స్మృతి కొరకు అమృతవేళ సమయం చాలా మంచిది. ఆ సమయంలో లేచి అంతర్ముఖులుగా అయి ఆత్మ స్వరూపములో స్థితులై కూర్చోండి.

పాట:- నీవు నిదురించి రాత్రిని పోగొట్టుకున్నావు... (తూనే రాత్ గవాయీ...)

ఓం శాంతి. అంతర్ముఖులుగా అవ్వండి, బయటికి ఏమీ మాట్లాడకండి, మీ ఆత్మ స్వరూపములో స్థితులై కూర్చోండి - ఇలా ఎవరు అర్థం చేయిస్తున్నారు? తండ్రి పిల్లలకు చెప్తున్నారు, మీ నోటితో ఏమీ మాట్లాడకండి. రాం, రాం అనైతే ఎందరో అంటూ వచ్చారు కానీ ఆ విధంగా అనడం ద్వారా కూడా మనుష్యులు పావనంగా అవ్వలేరు. ఎప్పుడైతే పతిత-పావనుడైన తండ్రి శ్రీమతంపై నడుస్తారో, అప్పుడే మనుష్యులు పతితుల నుండి పావనులుగా అవ్వగలుగుతారు. పతిత-పావనా అని అనడం ద్వారా తండ్రి గుర్తుకువస్తారు. తండ్రి అంటున్నారు, మీరు తప్పకుండా పతితులుగానే ఉండేవారు కదా. ఇప్పుడు మీరు పావనులుగా అవుతున్నారు. సత్యయుగములో పతితులు ఎవ్వరూ ఉండరు. 5000 సంవత్సరాల క్రితం ఎప్పుడైతే భారత్ పావనంగా ఉండేదో, అప్పుడు ఒకే ధర్మము ఉండేది. తండ్రి అయితే సుఖమయమైన సృష్టినే రచిస్తారు కదా. భారత్ సుఖధామముగా ఉండేది. లక్ష్మీ-నారాయణులు, సీతా-రాములు మొదలైనవారి మందిరాలు సత్య, త్రేతాయుగాలకు గుర్తు. సత్యయుగములో తప్పకుండా లక్ష్మీ-నారాయణుల వంశము ఉండేది. ఇదే భారత్ లో ఒకప్పుడు సూర్యవంశీ, చంద్రవంశీయుల రాజ్యము ఉండేది, అది ఇప్పుడు మళ్ళీ స్థాపన అవుతోంది. దీనినే ప్రపంచ చరిత్ర మరియు భౌగోళము అని అంటారు. దీనిని మనుష్యులే తెలుసుకుంటారు. మనుష్యులు తెలుసుకోకపోతే వారిని జంతువులకన్నా హీనమైనవారు అని అనడం జరుగుతుంది. తండ్రిని తెలుసుకునేందుకు ఎన్ని ఎదురుదెబ్బలు తింటూ ఉంటారు కానీ తెలుసుకోలేరు. మీరు తండ్రికి పిల్లలుగా అయ్యారు కావున తండ్రి తమ పరిచయాన్ని ఇస్తారు. ఇంతకుముందు పరిచయం లేదు, దాని పరిణామముగా ఏమయ్యింది? అనాథలుగా, నాస్తికులుగా, నాథుడు లేనివారిగా అయిపోయారు. ఇప్పుడు మీరు తండ్రికి చెందినవారిగా అయ్యారు, తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నారు. ఇది చాలా గొప్ప వారసత్వము, 21 జన్మలు స్వర్గ రాజధాని లభిస్తుంది, ఇదేమైనా తక్కువ విషయమా! లక్ష్మీ-నారాయణులు రాజ్యం చేసి 5000 సంవత్సరాలు అవుతోంది. మళ్ళీ ఇప్పుడు చరిత్ర పునరావృతమవుతుంది.

తండ్రి అర్థం చేయిస్తున్నారు, నా శ్రీమతముపై నడవండి, అంతర్ముఖులుగా అవ్వండి, బాహ్యాముఖులుగా అవ్వకండి. ఇప్పుడు ఈ సమయంలో ఘోర అంధకారము ఉంది, దీనిని రాత్రి అని అంటారు. ఇప్పుడు ఉదయం వస్తోంది. కలియుగాంతమును ఘోర అంధకారమని, సత్యయుగ ఆదిని అపార ప్రకాశమని అంటారు. తండ్రి అంటారు, ఎప్పుడైతే మనుష్యులందరూ పతితులుగా ఉంటారో అప్పుడు ఆ సంగమములోనే నేను వస్తాను. ఇప్పుడు పిల్లలైన మీకు సదా సుఖపు వారసత్వాన్ని ఇచ్చేందుకు వచ్చాను. వినాశనం మీ ముందు నిలబడి ఉంది. ఎంతో గడిచిపోయింది, కొద్దిగానే మిగిలింది... అందుకే ఇప్పుడు త్వరత్వరగా పురుషార్థము చేసి అనంతమైన తండ్రి నుండి ఏ విధముగా అందరూ వారసత్వాన్ని తీసుకుంటున్నారో అలా మీరూ తీసుకోండి. అందరూ పురుషార్థులే. ఇప్పుడు అందరూ మధురమైన ఇంటికి వాణి నుండి అతీతముగా వెళ్ళాలి. అది ఆత్మలైన మన ఇల్లు, నిర్వాణధామము. ధామములో ఏ ఒక్కరో ఉండరు కదా. జీవాత్మలు ఎందరైతే ఉన్నారో, వారందరూ శరీరాన్ని వదిలి తమ ఇంటికి, బాబా వద్దకు వెళ్తారు. అది నిరాకారీ వృక్షము. ఏ విధముగా చిత్రములో కూడా వృక్షాన్ని చూపించడం జరుగుతుంది, అది ఆత్మలైన మన ఇల్లు - శాంతిధామము. తర్వాత మనం సుఖధామంలోకి వస్తాము. ఇప్పుడు 84 జన్మల చక్రం పూర్తవుతుంది. కలియుగము తర్వాత సత్యయుగము తప్పకుండా వస్తుంది కదా. ద్వాపరము తర్వాత కలియుగము తప్పకుండా వస్తుంది. తండ్రి

అంటారు, నేను కల్ప-కల్పమూ కల్పపు సంగమయుగములో వస్తాను, పాత ప్రపంచాన్ని వినాశనం చేయిస్తాను. ఎప్పటివరకైతే కొత్త ప్రపంచం స్థాపన అవ్వదో అప్పటివరకూ ఈ పాత ప్రపంచములో ఉండవలసి ఉంటుంది. ఎప్పటివరకైతే కొత్త ఇల్లు తయారవ్వదో అప్పటివరకూ పాత ఇంట్లోనే కూర్చొని ఉంటారు కదా. తర్వాత ఎప్పుడైతే కొత్తది తయారైపోతుందో అప్పుడు పాతదానిని కూల్చేయడం జరుగుతుంది. ఇది కూడా పాతదే కదా. దీని వినాశనం కొరకే ఈ మహాభారత యుద్ధం ఉంది. తండ్రి కూర్చొని పిల్లలకు అర్థం చేయిస్తారు. ఆత్మయే అర్థం చేసుకుంటుంది. భౌతిక జ్ఞానాన్ని కూడా ఆత్మయే నేర్చుకుంటుంది కదా. నేను ప్రిన్సిపాల్ ను, నేను సర్జన్ ను అని ఆత్మ అంటుంది. ఆత్మ జ్ఞానము లేని కారణముగా దేహాభిమానులుగా అయిపోతారు. ఆత్మయే సంస్కారాలను తీసుకువెళ్తుంది. శివబాబా ఆత్మలైన మనకు అర్థం చేయిస్తున్నారని పిల్లలైన మీరు అర్థం చేసుకున్నారు. ఆత్మ అయిన మనం ఈ పాత శరీరాన్ని వదలి మళ్ళీ కొత్తదానిని తీసుకుంటాము. ఇప్పుడు మనం నల్లగా ఉన్నాము, తర్వాత సుందరముగా అవుతాము. మళ్ళీ సుందరము నుండి నల్లగా అవుతాము. దీనికి 84 జన్మలు పడతాయి. తర్వాత తండ్రి కామ చితి నుండి దించి జ్ఞాన చితిపై కూర్చోబెట్టి బంగారు యుగానికి అధిపతులుగా తయారుచేస్తారు. అనంతమైన తండ్రి తప్పకుండా అనంతమైన వారసత్వాన్నే ఇస్తారు కదా. తండ్రి అయితే ఉన్నతోన్నతమైనవారు. వారు అంటారు, పిల్లల కొరకు వైకుంఠమనే కానుకను తీసుకువచ్చాను, అరచేతిలో వైకుంఠాన్ని తీసుకువచ్చాను. మీరు క్షణములో సాక్షాత్కారాన్ని పొందుతారు. బ్రహ్మాకుమార-కుమారీలు ఎంతమంది ఉన్నారు. తప్పకుండా వారు బ్రహ్మాకు పిల్లలు మరియు శివబాబాకు మనుమలు. మేము శివబాబా నుండి వారసత్వాన్ని తీసుకుంటాము అని మీరు అంటారు. వారే సర్వుల సద్గతి దాత, రాజయోగాన్ని నేర్పిస్తారు. నిరాకారుడు ఎలా నేర్పించాలి, అందుకే ఈ ఇంద్రియాల ద్వారా చదివిస్తారు. సృష్టి చక్రపు జ్ఞానాన్ని ఇస్తారు. వారిని పరమ ఆత్మ, సుప్రీమ్ సోల్ అని అంటారు, మహిమ అంతా వారిదే. జ్ఞానసాగరుడు, పతిత-పావనుడు వారే, కావున వారు తప్పకుండా రావలసి ఉంటుంది. మిమ్మల్ని కూడా మాస్టర్ సుప్రీమ్ గా లేక పావనులుగా తయారుచేస్తారు. వారు అనంతమైన తండ్రి, వారిని భక్తులందరూ పిలుస్తారు. భక్తులందరికీ తండ్రి ఆ ఒక్క భగవంతుడే, పరమపిత పరమాత్మ. ఒకవేళ వారిని సర్వవ్యాపి అని అన్నట్లయితే మరి వారసత్వం ఎలా లభిస్తుంది? మనుష్యులను భగవంతుడు అని అనడానికి వీల్లేదు. శ్రీకృష్ణుడిని కూడా దైవీ గుణధారి అయిన మానవుడు అనే అంటారు, వారు మొదటి యువరాజు. అందరూ వారిని ఊయలలో ఊపుతారు. శివబాబాను ఎప్పుడూ ఊయలలో ఊపరు ఎందుకంటే వారు ఎప్పుడూ బాలునిగా అవ్వనే అవ్వరు. నేను మీ కొడుకును, మీరు నన్ను మీ వారసునిగా చేసుకున్నట్లయితే, బలిహారమైనట్లయితే నేను కూడా బలిహారమవుతాను, మీరు బలిహారమైనట్లయితే నేను మీ కొడుకుగా అయినట్లు - ఈ విషయాన్ని అర్థం చేయించేందుకు తండ్రి సాక్షాత్కారం చేయిస్తారు.

మనుష్యులలో ఎంత అంధశ్రద్ధ ఉంది, ఎక్కడంటే అక్కడ తల వంచి నమస్కరిస్తూ ఉంటారు, దానిని బొమ్మల పూజ అని అంటారు. నవరాత్రుల్లో ఎన్నో బొమ్మలను తయారుచేస్తారు. ఆ బొమ్మల కర్తవ్యము గురించి ఎవ్వరికీ తెలియదు. 4-6 భుజాలు గల దేవి ఎక్కడైనా ఉంటారా, వారికి ఖడ్గము మొదలైనవి చూపిస్తారు. దేవతలేమైనా హింసకులుగా ఉంటారా. శాస్త్రవాదులు వారిని కూడా హింసకులుగా చేసేసారు. నేపాల్ లో కూడా కాళిని పూజిస్తారు, నిజానికి ఆమె ఏమైనా అలా ఉంటారా. మమ్మా అలా నల్లగా, అటువంటి నాలుకను కలిగి ఉన్నారా. మనుష్యులు మనుష్యులుగానే ఉంటారు. బ్రహ్మ, విష్ణు, శంకరులు సూక్ష్మవతనవాసులు. అంతే, వేరే ఏమీ లేదు. మరి 8-10 భుజాలు కలవారు ఎక్కడి నుండి వచ్చారు! అవన్నీ భక్తి మార్గపు అలంకారాలుగా తయారుచేస్తారు. ధనం సంపాదించేందుకు ఏదో ఒకటి కావాలి కదా. అలా రకరకాల చిత్రాలను కూర్చుని తయారుచేస్తారు. అక్కడే చూడండి, సుందరమైన శ్రీకృష్ణుని మందిరమూ ఉంటుంది, మళ్ళీ అక్కడే నల్లని శ్రీకృష్ణుని మందిరమూ ఉంటుంది. ఏదో ఒక కారణమైతే ఉండాలి కదా. ఎంతటి అంధశ్రద్ధ ఉంది! ఇప్పుడు భక్తి మార్గం అంతమై జ్ఞాన మార్గం జిందాబాద్ అవుతుంది. ఇకపోతే సమయం కొద్దిగానే ఉంది, అందరూ తప్పకుండా మరణించాల్సిందే. పుత్రులను, మనవులను వారసులుగా చేసుకునేదే లేదు. అక్కడ మీకు - మేము సంగమములో రాజ్యము కొరకు ఈ పురుషార్థము చేసాము అన్న జ్ఞానము ఉండదు. అక్కడ పవిత్ర సృష్టి కొనసాగుతుంది. తప్పకుండా మనము బాబా రాజధానికి హక్కుదారులము అని ఇక్కడ మీకు తెలుసు. అక్కడ, మేము ఏ కర్మలను చేసాము, ఈ విధంగా ఎలా అయ్యాము అన్నదేమీ తెలియదు, అదంతా మర్చిపోతారు. అక్కడ పావనులుగా అయ్యేందుకు, గురువు అవసరం కలిగేందుకు అసలు పతితులే ఉండరు. తండ్రి పిల్లల కాళ్ళు కడిగి వారిని సింహాసనంపై కూర్చోబెడతారు. గురువు సద్గతి కొరకు కావాలి. అక్కడ ఉన్నదే సద్గతి. గురువు అవసరమే లేదు. తండ్రి అంటారు, స్వయాన్ని ఆత్మగా భావించండి, దేహాభిమానములో ఉండకండి. ఆత్మనైన నేను ఇప్పుడు డాక్టర్ రూపములో ఉన్నాను, ఆత్మనైన నేను మేజిస్ట్రేట్, మళ్ళీ ఈ శరీరాన్ని వదిలిన తర్వాత ఏమవుతానో తెలియదు. మనం

ఈ శరీరం ద్వారా చదువుతాము. ఆత్మయే ఈ ఇంద్రియాల ద్వారా చదువుతుంది, ఆత్మయే వింటుంది - ఇవి అర్థం చేసుకోవలసిన విషయాలు, అంతేకానీ కట్టుకథలు కావు.

తండ్రి అంటారు, ఈ మొత్తం ప్రపంచమంతా శ్మశానవాటికగా అవ్వనున్నది, ఇప్పుడు ఇక మేల్కొండి, లేదంటే ఈ ప్రపంచానికి నిప్పు అంటుకునే సమయంలో ఆర్తనాదాలు చేస్తారు. కానీ ఆ సమయంలో ఏమీ చేయలేరు, మృత్యువు కబళించివేస్తుంది, అలమటిస్తూ ఉండిపోతారు. శిక్షలు కూడా ఎన్నో అనుభవిస్తారు. ఇప్పుడు మనం పాపాల ఖాతాను సమాప్తం చేసుకుని పుణ్య ఖాతాను జమ చేసుకోవాలి. కొత్తగా 21 జన్మల కొరకు జమ చేసుకోవాలి. తండ్రిని స్మృతి చేయడం ద్వారానే జమ అవుతుంది. పాత ఖాతా సమాప్తమైపోవాలి. జ్ఞానం ఎంత సహజమైనది. మీకు రోజు ఎంత సంపాదన జరుగుతుంది! ఎవరు ఎంతగా స్మృతి చేస్తారో, స్వదర్శన చక్రాన్ని తిప్పుతారో, అంతగా అపారమైన సంపాదనను చేసుకుంటారు, అది లెక్కించలేనంత ఉంటుంది. అక్కడ లెక్కబెట్టడమనేది ఏమీ ఉండదు. ఇప్పుడు గుడిసెలలో కూర్చున్నారు, తర్వాత మహళ్ళలో కూర్చుంటారు. గుడిసెలకు మరియు మహళ్ళకు తేడా అయితే ఉంటుంది కదా. బ్రహ్మ ద్వారా కొత్త ప్రపంచ స్థాపన జరిగితే పాత ప్రపంచ వినాశనం జరుగుతుంది. ఇది ఇప్పటి విషయమే కదా. రాజధాని స్థాపన అయిపోతుంది, అప్పుడిక ఎవరు ఎంత పురుషార్థం చేస్తే అంత చేసినట్లు, ఆ తర్వాత ఇక వినాశనమైపోతుంది, కావున ఇప్పుడు ఇక నిర్లక్ష్యం చేయకూడదు. ఉదయమే లేచి స్మృతిలో కూర్చుండిపోవాలి. ఎంతగా స్మృతి చార్టును పెడితే అంత మంచిది, అప్పుడు అంతే ఉన్నత పదవిని పొందుతారు. శివబాబా కంఠహారముగా అవుతారు. మీ హృదయమనే దర్పణములో చూసుకోవాలి - నేను లక్ష్మీ-నారాయణులను వరించేందుకు అర్హునిగా అయ్యానా? నేను బాబా, మమ్మా వంటి సేవను చేస్తున్నానా? రకరకాల పుష్పాలు ఉన్నాయి. ఇది తోట యజమాని అయిన బాబాకు చెందిన మానవ పుష్పాల తోట. చూడండి, కుమారకా, మనోహర్ ఎంత మంచి-మంచి పుష్పాలుగా ఉన్నారు! అని అంటారు. వారు రత్నజ్యోతులు. బాబా ఈ తోటను చూస్తారు, మళ్ళీ ఆ తోటలోకి వెళ్ళి పుష్పాలను చూస్తారు. తోట యజమాని పుష్పాలను పరిశీలిస్తారు, కావున పిల్లలూ ఫాలో చేయాలి - మొదటి నంబరు మరియు రెండవ నంబరు పుష్పాలు ఎవరెవరు ఉన్నారు? ఆ విధంగా తయారవ్వాలి. 21 జన్మల కొరకు రాజ్య పదవిని పొందడం తక్కువ విషయమేమీ కాదు! అపారమైన సుఖాలు ఉన్నాయి. విశ్వానికి అధిపతులుగా అవ్వాలి. ఇది స్కూలు. ఆ భౌతికమైన చదువుతోపాటు ఈ ఆత్మికమైన చదువునూ చదవండి. టీచర్లకు ఎల్లప్పుడూ మంచి మ్యానర్స్ ఉంటాయి. వారు నిజాయితీగా ఉంటారు. స్కూల్లో అంధశ్రద్ధ విషయమేదీ ఉండదు. అక్కడ బ్యారిస్టరీ చదువుతారు, ఇంజనీరింగ్ చదువుతారు. ఇక్కడైతే మీరు రాజులకే రాజులుగా అవ్వడానికి చదువుతున్నారు. సన్యాసులు - ఈశ్వరుడు సర్వవ్యాపి అని అంటారు. అంతే, ఇక ఆటయే సమాప్తము. అనంతమైన తండ్రి పిల్లలకు అర్థం చేయిస్తున్నారు - పిల్లలూ, ఈ అంతిమ జన్మలో పవిత్రంగా అవ్వండి. మీరు ఎంతో సేవను చేయవచ్చు.

అక్కడ కూడా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఉంది. ఇది కూడా గాడ్లీ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు. పిల్లలైన మీరు రాజఋషులు. అక్కడైతే వారు ఇళ్ళు-వాకిళ్ళను వదిలేస్తారు. మీరు ఇంట్లో ఉంటూ మొత్తం ప్రపంచమంతటినీ త్యాగం చేస్తారు. మీ బుద్ధిలో ఇప్పుడు కొత్త ప్రపంచం ఉంది, దానిని తండ్రియే తయారుచేస్తారు, అందుకే తండ్రి అంటారు, మీరు నన్ను స్మృతి చేయండి. ఈ పాత ప్రపంచం అంతమైపోతుంది. ఈ ఆత్మిక కాలేజీ మరియు హాస్పిటల్ కూడా చాలా పెద్దది. దీని ద్వారా మీరు సదా ఆరోగ్యవంతులుగా, సదా ఐశ్వర్యవంతులుగా అవుతారు. మీరు ఇంటి-ఇంటిలోనూ ఈ హాస్పిటల్ మరియు కాలేజీని తెరవవచ్చు. ఇందులో ఖర్చు ఏమీ లేదు. కేవలం మూడడుగుల భూమి కావాలి. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఉదయముదయమే లేచి స్మృతిలో తప్పకుండా కూర్చోవాలి, ఇందులో నిర్లక్ష్యం చేయకూడదు. పుణ్య ఖాతాను జమ చేసుకోవాలి.

2. లక్ష్యాన్ని-ఉద్దేశ్యాన్ని బుద్ధిలో ఉంచుకొని మంచి మ్యానర్స్ ను ధారణ చేయాలి. ఆత్మిక చదువును తప్పకుండా చదవాలి. అంతర్ముఖులుగా అయి ఉండాలి.

వరదానము:- బ్రాహ్మణ జీవితం యొక్క విశేషతను తెలుసుకుని దానిని కార్యములో వినియోగించే సర్వ విశేషతల

సంపన్న భవ

డ్రామా నియమానుసారంగా సంగమయుగములో ప్రతి బ్రాహ్మణ ఆత్మకు ఏదో ఒక విశేషత లభించి ఉంది. మాలలోని చివరి పూస అయినా కానీ వారిలో కూడా ఏదో ఒక విశేషత ఉంది, కావున బ్రాహ్మణ జన్మలోని భాగ్యపు విశేషతను తెలుసుకోండి మరియు దానిని కార్యములో వినియోగించండి. ఒక్క విశేషతను కార్యములో వినియోగించినట్లయితే ఇతర విశేషతలు కూడా స్వతహాగా వస్తూ ఉంటాయి, ఒకటి పక్కన బిందువును పెడుతూ-పెడుతూ సర్వ విశేషతలతో సంపన్నంగా అయిపోతారు.

స్లోగన్:- మన్మనాభవ మంత్రము సదా స్మృతిలో ఉన్నట్లయితే మనస్సు భ్రమించటము ఆగిపోతుంది.